# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 19-06-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, పెట్టుబడులపై రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
2. **దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు 25 కోట్ల రూపాయల కేంద్ర నిధులు మంజూరయ్యాయని వెల్లడించిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**
3. **గుంటూరు జిల్లాలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న "అరణ్యారామం" భవనానికి భూమిపూజ చేసిన ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్**
4. **పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**

==========================

ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించే ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన -PM-VBR కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా సుమారు 2 వేల 400 వందల కోట్ల రూపాయల ప్రోత్సాహకాలను లబ్ధిదారులకు దేశవ్యాప్తంగా పంపిణీ చేయనున్నారు. దేశవ్యాప్తంగా 200 ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహిస్తున్న ప్రాంతీయ కార్యక్రమాల్లో భాగంగా విజయవాడలో నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విజయనగరంలో నిర్వహించే కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్య అతిదులుగా హాజరుకానున్నారని అధికారులు తెలిపారు.

--------------------------

ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఈరోజు పలు అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహిస్తోన్న సమావేశంలో తొలుత రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో పాల్గొని రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, పెట్టుబడులు, బ్యాంకింగ్ రంగ సహకారం, రుణాల పంపిణీ వంటి అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. తరువాత మధ్యాహ్నం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో జరిగే రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ- సీఆర్‌డీఏ సమావేశంలో పాల్గొని రాజధాని ప్రాంత అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రాజెక్టుల పురోగతి వంటి అంశాలపై సమీక్ష నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

--------------------------

దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన –డీడీయూజీకేవై కింద రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం 25 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధుల ద్వారా గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు మరింత విస్తరించడంతో పాటు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

---------------------------

ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ కోల్‌కతాలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన ఆయన, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టి పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే కోల్‌కతాలో ఈ రోజు జరిగిన ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్– ICC ప్లీనరీలో మంత్రి నారా లోకేష్ పాల్గొని రాష్ట్రంలో అమలవుతున్న అనుకూల పెట్టుబడి విధనాలు మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రోత్సాహక చర్యలను సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రానికి పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ కు 25శాతం వస్తున్నాయని తెలియజేస్తూ,

వాయిస్ 26 సెకన్లు

---------------------------

అటవీశాఖ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలో నిర్మిస్తున్న “అరణ్యారామం” భవన నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి కే.పవన్‌కల్యాణ్ ఈ రోజు భూమిపూజ నిర్వహించారు. మంగళగిరి బ్రహ్మానందపురం అటవీ ప్రాంతంలో సుమారు 27 కోట్ల రూపాయల వ్యయంతో అరణ్యారామం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తరణ, హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ఒకటని తెలిపారు. అరణ్యారామం వంటి ప్రాజెక్టులు పర్యావరణ అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజల్లో వన సంరక్షణపై బాధ్యతను పెంచుతాయని చెప్పారు.

---------------------------

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. ప్రకాశం జిల్లా ఒంగోలులో స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహించిన యోగా కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్. బాలాజీ పాల్గొని యోగాను ప్రతి ఒక్కరూ జీవన విధానంలో భాగం చేసుకోవాలని సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన యోగా ప్రదర్శనలో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో రెండు వేల మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యోగా శారీరక ధృడత్వంతో పాటు మానసిక ప్రశాంతతను అందిస్తుందని తెలిపారు.

వాయిస్ 25 సెకన్లు

---------------------------

రాష్ట్రంలో పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఈ రోజు విడుదలయ్యాయి. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను ప్రకటించారు. ఈ ఫలితాల్లో 82.39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 78 వేల 2వందల 61 మంది విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను సంబధిత వెబ్‌సైట్‌తో పాటు మన మిత్ర వాట్సాప్ సేవ ద్వారా కూడా తెలుసుకోవచ్చని వెల్లడించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను మంత్రి నారా లోకేశ్ అభినందించారు. విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

---------------------------

రాష్ట్రంలో రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని ఆయన ఈరోజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ, అంతర్జాతీయంగా స్థాయిలో ఏర్పడిన యుద్ధ పరిస్థితులు, మార్కెట్ పరిస్థితుల ప్రభావంతో గతంలో మామిడి ధరలు తగ్గుముఖం పట్టాయని మంత్రి తెలిపారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయ రంగానికి అవసరమైన మద్దతు కొనసాగుతుందని తెలుపుతూ,

వాయిస్ 29 సెకన్లు

---------------------------

'ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినంగా" ఈరోజు పాటిస్తున్నారు. మానవ శరీరంలోని ఎర్ర రక్త కణాలను క్షీణింపచేసే అతి ప్రమాదకరమైన వ్యాధినే సికిల్ సెల్ అంటారు. ఈ వ్యాధికి గురైన వారి ఎర్రరక్తకణాలు... నెల వంక ఆకారంలోకి మారతాయి. ఫలితంగా అవయవాలకు తగినంత రక్త ప్రసారం జరగదు. ఈ వ్యాధికి గురైన వారు శరీర మార్పులను గమనిస్తూ..... తగిన చికిత్స పొందితే సికిల్ సెల్ వ్యాధిని అధిగమించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.ఐక్య రాజ్యసమితి సూచనతో ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు ప్రపంచ దేశాలు ప్రతి సంవత్సరం జూన్ 19 న ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినాన్ని పాటిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ జాతీయ సికిల్ సెల్ ఎనిమియా మిషన్ వ్యాధి పట్ల అవహగానా కల్పిస్తోంది.

---------------------------

రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మలేషియాలో పర్యటిస్తున్నారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా ఈ రోజు పలు అభివృద్ధి ప్రాజెక్టులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ, తక్కువ వ్యయంతో గృహ నిర్మాణ రంగాల్లో అమలవుతున్న అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేశారు. మలేషియాలోని బుకిత్ తగర్ ఎన్విరో పార్క్‌ను సందర్శించిన మంత్రి, అక్కడ పర్యావరణానికి హాని కలగకుండా ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. వ్యర్థాల నిర్వహణ వల్ల భూమి, నీరు కలుషితం కాకుండా తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులు మంత్రికి వివరించారు.అనంతరం బెర్జయ కార్పొరేషన్ చేపడుతున్న గృహ నిర్మాణ ప్రాజెక్టులను మంత్రి నారాయణ పరిశీలించనున్నారని అధికారులు తెలిపారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లలో అంతర్జాతీయ వేదికపై భారతదేశ ప్రతిష్ట గణనీయంగా పెరిగిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు "ఇండియా ఫస్ట్" విధానంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన ఈ రోజు స్పందిస్తూ, భారత్ ప్రపంచ దేశాల

విశ్వాసాన్ని సంపాదిస్తూంస్తోన్నారు.

=====================